నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం ఏప్రిల్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం








# నేడే శ్రీ సీతారాముల కళ్యాణం





- భద్రాద్రి రామయ్య పెండ్లికి ముస్తాబైన మిథిలా స్టేడియం.
- భారీ సంఖ్యలో హాజరుకానున్న రామ భక్తులు..
- కళ్యాణ ప్రత్యక్ష ప్రచారంపై ఎన్నికల కోడ్ ఆటంకం...
- తెలంగాణ సర్కార్ తరపున ముత్యాల తలంబ్రాలు అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సిఎస్ శాంతి కుమారి

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్) – భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం శ్రీసీతారాములకళ్యాణం జరగనుంది. ఇందుకోసం భద్రాచలం పట్టణం ముస్తాబైంది. రామాలయంవిద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. ఉదయం 10.30 నిమిషాలనుంచి 12.30 నిమిషాల వరకు రాములోరి కళ్యాణ వేడుక జరగనుంది. మంగళవారమే తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సీఎస్ శాంతకుమారి భద్రాద్రి చేరుకున్నారు. భద్రాద్రి రామయ్య కళ్యాణం జరగనున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం శ్రీరామ నవమి ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేశారు.

2 లో..

## సంపత్ కుమార్ మృతదేహానికి మళ్లీ పోస్టుమార్టం నిర్వహించాలి

- తమ కుమారునిది ఆత్మహత్య కాదని, హత్య అయ్యుంటుందని అనుమానాలు
- విలేకరుల సమావేశంలో సూరారం గ్రామప్రజలు, తల్లిదండ్రుల వెల్లడి



2 లో..

## విద్యుత్ వినయోగదారులకు షాక్

- అర్హులైన వారు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిందే
- ఆన్‌లైన్ చేయడంలో తప్పులు జరిగి ఉంటాయెమో
- ఎన్నికల కోడ్ రావడం వలన పరిశీలించలేకపోతున్నాం

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రతిఒక్కరికి ఆరు హామీలను అమలు చేస్తామంటూ విస్తృత ప్రచారం నిర్వహించి అధికారంలోకి రాగానే విద్యుత్ వినియోగదారులకు వారికి ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు.



2 లో..

# నేడే శ్రీ సీతారాముల కళ్యాణం











భద్రాద్రి రామయ్య పెళ్లి వీక్షించడానికి రానున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి సౌకర్యాల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దగ్గరుండి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా దృష్టిసారించారు. 3లక్షల లడ్డూ ప్రసాదాలను దేవస్థానం సిద్ధం చేసింది. రెండున్నరక్వింటాల ముత్యాల తలంబ్రాలను సిద్ధం చేశారు. రామయ్య పెండ్లి జరిగే మిథిలాప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేశారు. 24 సెక్టార్లుగా ప్రాంగణాన్నివిభజించారు. ఈ మిథిలా ప్రాంగణంలో దాదాపు 30వేల మందికి పైగా భక్తులు తరుపున వేదికగా అన్ని ఏర్పాట్లను చేశారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా దేవస్థానం ఈవో రమాదేవి దగ్గరుండి రానున్న భక్తులకు ఇబ్బంది కలగకుండ ఎప్పటికప్పుడు జాగ్రత్తలను పాటించారు. సమాచార, పౌరసరఫరాల శాఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు సోమవారం ఉదయమే భద్రాద్రి చేరుకొని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల తో కలసి భద్రాచలంలో జరిగేశ్రీరామనవమి ఏర్పాట్లను సోమవారం పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రామయ్య సీతమ్మను పరిణయం ఆడనున్నారు. కనుక కళ్యాణం జరిగే ముందు రోజు ఈ వేడుకను అత్యంతవైభవంగా నిర్వహించడం ఆచారంగా వస్తుంది. ఈ ఏడాది ఎన్నికల కోడ్ అమలులోఉన్న సందర్భముగా ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరు కావడంకష్టమేనన్న సంకేతాలు వెలువడ్డాయి.కనుక ఎన్నికల కోడ్ ఉండడం వలన ప్రభుత్వ అధికారుల సమక్షంలోనే ఈ సంవత్సరం, శ్రీరామనవమి వేడుక జరుగుతున్నట్లుగా తెలుసింది. భక్తులు భారీగానే వచ్చేఅవకాశం ఉన్న నేపథ్యంలో 60 తలంబ్రాల కౌంటర్లు, 19 ప్రసాదాల పంపిణీకౌంటర్లను ఏర్పాటు చేశారు. పార్కింగ్, మరుగుదొడ్లను సిద్ధం చేశారు. 25ప్రాంతాల్లో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంబులెన్స్, ఫైర్ సిద్ధంగాఉంచారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచారు. వృద్ధులు,దివ్యాంగులు మినీ బస్సులను ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలోభద్రాచలంలో జరిగే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రత్యక్షప్రసారంపై ఎన్నికలఅధికారులు ఆంక్షలు విధించడంతో ఆటంకం ఏర్పడింది. అధికారికంగా లైవ్ టెలికాస్ట్ చేయవద్దని, ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో భక్తుల సౌకర్యార్ధం ప్రత్యక్ష ప్రసారానికి మాత్రమే అవకాశం ఇవ్వాలని భక్తులు కూర్చోని కళ్యాణాన్ని వీక్షించే అవకాశం కల్పించారు. ఇప్పటికే ఆన్లైన్ ఆఫ్ జారీ చేసినట్లు తెలిసింది. అయితే దీనిపై కొండా సురేఖ 8 41టిక్కెట్ల విక్రయాలను భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నుండి చేపట్టినట్లు తెలిసింది. అపురూప వేడుకను భక్తులు కనులారా చూడడానికి దేశ నలుమూలల నుండి రామభక్తులు భద్రాద్రి కి ఇప్పటికే చేరుకున్నారు. ప్రతిసారి శ్రీరామ నవమి కి తెలంగాణ సర్కార్ తరఫున ముఖ్యమంత్రి హోదాలో పటువస్త్రాలు మంచి ముత్యాలు,తలంబ్రాలు సమర్పించవలసి ఉంటుంది. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలు కారణంగా తెలంగాణ సర్కారు తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ శాంతకుమారి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించటానికి భద్రాచలం చేరుకున్నారు. ఈ సంవత్సరము వేలాది సంఖ్యల్లో భక్తుల హాజరయ్యే అవకాశం ఉంది కనుక ఎక్కడ ఇబ్బంది లేకుండా అన్ని వసతులతో ఏర్పాటు చేశారు.

## శ్రీరామనవమి, మహాపట్టభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి







భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) శ్రీరామనవమి, మహాపట్టభిషేకం మహోత్సవాలు వీక్షించడానికి భద్రాచలం విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మంగళవారం రాత్రి మిథిలా స్టేడియంలో కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఆమె భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కళ్యాణ మండపాన్ని సెక్టార్లగా విభజించి ప్రతి సెక్టార్లులో మంచినీళ్లు, మజ్జిగ అందించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించేందుకు వీలుగా సెక్టార్ లో ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రేపు జరుగనున్న మహోత్సవాన్ని భక్తులు వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ కుమార్ మృతదేహానికి మళ్లీ పోస్టుమార్టం నిర్వహించాలి

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – తన కుమారుడిది ఆత్మహత్య కాదని హత్య అయి ఉంటుందని గ్రామస్థులతో పాటు మృతుడు జక్కుల సంపత్కుమార్ (15) తల్లితండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లితండ్రులు జక్కుల నాగలక్ష్మి, శేఖర్లు మాట్లాడుతూ సంపత్కుమార్ మృతదేహానికి తిరిగి పోస్ట్మార్టం నిర్వహించి నిజనిజాలు వెలికి తీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించిన అనంతరం ఈ సంఘటనకు సంబంధించి వారికి ఉన్న అనుమానాలను వ్యక్తం చేశారు. తమ కుమారుడు గత నెల 24వ తేదీన తన స్నేహితులు దుండగల సాయికుమార్, నందీశ్వర్రెడ్డి, ముత్తెబోయిన వేణులతో కలిసి ఈతకి వెళ్లాడు. అదే సమయంలో సంపత్కుమార్ చెక్డ్యామ్ నీటిలో పడి మృతిచెందినట్లు ఆయన స్నేహితులు తెలిపినట్లు వివరించారు. తమ కుమారుడు మృతిచెందిన విషయంలో స్నేహితులు చెప్పిన మాటలు నమ్మలేకపోయామని ఇందుకు సంబంధించి పాండురంగాపురంలోని సిసి కెమెరాలోని ఆధారాలు, చెక్డ్యామ్ వద్ద దొరికిన చినిగిన దుస్తువులు, సంపత్ మెడ, చెవి కమిలిపోయి ఉండటం వలన హత్య జరిగి ఉంటుందని తమతో పాటు గ్రామస్థులు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎస్పైకు వివరించడమే కాకుండా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని అయిన తమ ఫిర్యాదు ఎస్పై పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వ్యాఖ్యనించారు. పోలీసులు హడావుడిగా చేయించిన పోస్ట్మార్టం కూడా తమకు అనుమానం కలిగిస్తుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా సంపత్కుమార్ తన స్నేహితులతో కలిసి చెక్డ్యామ్కు వెళ్లిన టైంకి స్నేహితులు చెప్పిన టైంకి ఎలాంటి పొంతన లేకపోవడంతో ఇది ముమ్మటికి నిజం కాదని తమ కుమారుడిది నీటిలో మునిగి చనిపోయిఉంటడని తాము అనుకోవడం లేదన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఎఫ్ఐఆర్ చేసి విచారణ చేస్తున్నప్పటికి నిజాలు ఇప్పటి వరకు వెలుగులోకి రానందున సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# విద్యుత్ వినియోగదారులకు షాక్

ఎన్నికలు పూర్తి అయ్యాక అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సూచన మేరకు ప్రజాపాలన వేదికలను గ్రామగ్రామాన ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు సేకరించారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలో కూడా ప్రతివార్డులోను ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను సేకరించారు. అనేక మంది పేద కుంటుంబాల వారు 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న ప్రతిఒక్కరికి గృహజ్యోతి పేరుతో ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాపాలన వేదికగా దరఖాస్తు చేసుకున్న అనేకమందికి ఉచిత విద్యుత్ బిల్లులు రాకపోవడంతో వేలాంది కుటుంబాల అవక్కు అవుతున్నాయి. ఇదేందిరా... బాబు అంటూ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మామీ మేరకు విద్యుత్ బిల్లులు చెల్లించకుండా పోతుందనుకున్న ప్రతిఒక్కరికి ఉచిత కరెంటు బిల్లులు రాకపోవడంతో పాటు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటూ విద్యుత్: శాఖ సిబ్బంది వేదింపులకు గురిచేస్తున్నారు. అర్హులైన లబ్దిదారులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యుత్ కనెక్షన్ ఉంటే ఇందిరమ్మ ఇంటి పథకం అమలు కాదని ప్రచారం జరగడంతో ఆ పథకానికి దరఖాస్తు చేసుకున్నవారు సైతం సదరు దరఖాస్తును మార్చి మరొక దరఖాస్తు చేసుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల్లో ప్రధానంగా ఉచిత విద్యుత్ పథకం తమ జీవితాలు మెరుగుపడతాయని భావించిన అర్హులైన విద్యుత్ వినియోగదారులకు అమలు కాపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి షాక్ ఇచ్చినట్లు అయింది. అంతేకాకుండా దరఖాస్తులు సేకరించిన అధికారులు, సిబ్బంది కంప్యూటర్ ఆన్లైన్ చేయడంలో తప్పులు దొర్లడం వల్ల కూడా ఇలాంటివి జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉచిత బిల్లు లేదంటూ తప్పనిసరిగా బిల్లులు చెల్లించాల్సిందేనని లేకపోతే విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తామంటూ విద్యుత్ సిబ్బంది అర్హులైన వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రస్తుతం పార్లమెంట్కు ఎన్నికలు కోడ్ అమలులో ఉందని ఇప్పుడేమి చేయలేమంటూ ముక్తసరిగా సమాధానం చెపుతూ తప్పించుకుంటున్నారు.

### – తప్పనిసరిగా విద్యుత్ బిల్లులు చెల్లించాలి – ఏడిఈ

గృహజ్యోతి విద్యుత్ బిల్లులకు సంబందించి తప్పనిసరిగా ప్రతిఒక్క వినియోగదారుడు అది అమలు కాకపోయినా.. విద్యుత్ బిల్లులు తప్పనిసరిగా చెల్లించాల్సిందేనంటూ విద్యుత్ శాఖ ఏడిఈ ఇందుకు సంబంధించిన వివరన ఇచ్చారు. విద్యుత్ వినియోగదారులు ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తుల్లో తప్పులు ఉండటం వల్ల అమలు కాకపోవచ్చునని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెల్లరేషన్కార్డు ఉన్న ప్రతిఒక్కరికి ఉచిత విద్యుత్ పథకం అమలు జరుగుతుందని తెలిపారు. అలాగే కంప్యూటర్ ఆన్లైన్ చేయడంలో కూడా తప్పులు జరిగిన ఈ పథకం అమలు కాదంటూ చెప్పారు. ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున ఉచిత విద్యుత్ పథకం అమలు చేయడం సాద్యం కాదన్నారు. బిల్లులు వచ్చిన ప్రతిఒక్కరు గృహజ్యోతి కింద అర్హులు కాకపోయిన తప్పనిసరిగా బిల్లులు చెల్లించాల్సిందేనని ఎన్నికల కోడ్ పూర్తి అయ్యాక ప్రస్తుతం చెల్లించిన బిల్లుల డబ్బును రాష్ట్ర ప్రభుత్వం ఆయా వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

# నూతన ఆయిల్‌ఫెడ్ ఎండిని కలిసిన గ్రోవర్స్ సొసైటీ

## -పామాయిల్ రైతుల సమస్యలపై ఎండికి వినతి



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–మొట్టమొదటిసారిగా అశ్వారావుపేట విచ్చేసిన ఎండిని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్వరెడ్డి, కె పుల్లయ్యలు కలుసుకొని పామాయిల్ రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫెడ్ రిజిస్టర్డ్ అండర్ కో–ఆపరేటివ్ యాక్ట్ 1964 అయినప్పటికీ ఇందులో భాగస్వాములైన రైతులతో జనరల్ బాడీ మీటింగులు ఏర్పాటు చేయుటలేదు. త్వరలోనే తమ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయగలరని కోరారు. ఆయిల్ ఫెడ్ లో ఉత్పత్తి అయిన సి.పి.ఓ. లో 75% వాటా వున్న రైతులను ఆయిల్ అమ్మకాలలో భాగస్వాములను చేయడం లేదు. అందుకు తమరు చొరవ తీసుకొని, ధరల నిర్ణాయక కమిటీలో రైతులకు భాగస్వామ్యం కల్పించాలని, 2018 నుండి తెలంగాణ వ్యాప్తంగా ఆయిల్ఫెడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన మొక్కలలో పెద్ద ఎత్తున ఆఫ్ టైప్ మొక్కలు రావడం జరిగింది. ఇట్టి విషయమై తగు విచారణ జరిపించి బాధిత రైతులను ఆదుకొని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. 5,6 సంవత్సరాలుగా దారి తప్పిన ఆయిల్ ఫెడ్ వ్యవస్థను నర్సరీలు, విత్తన మొలకల దిగుమతులు, మొక్కల పంపిణీ, ఆయిల్ ఫెడ్ లో అనవసరపు ఖర్చులు, అవినీతి తదితర అంశాలపై తగు విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అంతర్జాతీయ పరిణామాలు, కేంద్ర ప్రభుత్వ నిలకడలేని పన్నుల విధానంతో ధర పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవడం కోసం ఒక టన్నుకు గాను రూ.20వేల మద్దతు ధర నిర్ణయించి, ధర తగ్గినప్పుడు ఆయిల్ ఫెడ్, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మార్కెట్ ధరకు, మద్దతు ధరకు మధ్య వున్న వ్యత్యాసాన్ని రైతుకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# యార్లగడ్డ భాస్కరరావును పరామర్శించిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ ) – అనారోగ్యం కారణంగా ఇంటి వద్ద ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు యార్లగడ్డ భాస్కరరావు ను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే .సాబీర్ పాషా మంగళవారం పరామర్శించారు. యార్లగడ్డ భాస్కరరావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న సాబీర్‌పాషా భాస్కర్ రావు నివాసం చేరుకొని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుట పడే వరకూ పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, మందలపల్లి మసీద్ కమిటీ అధ్యక్షుడు అజీమ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు కందుల వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# వివిధ పార్టీల నుంచి కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిక

**-నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం**

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం టౌన్ ,సూర్య(మేజర్ న్యూస్) –వివిధ పార్టీల నుంచి సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్‌లో జగిరిన సుజాతనగర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా వీరికి కూనంనేని పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేసిన అనంతరం ఆయనమాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిసిన అనతికాలంలో నియోజకవర్గంలో వివిధ పథకాల క్రింద మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తిచేశామని, ఇంకా కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. భవిషతులు మరిన్ని అభిరుద్ది పనులు చేపడతామని, ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన తన దృష్టికి తేవాలన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు అనుబంధ ప్రజా సంఘాల్లో భాద్యత తీసుకొని సమస్యల పరిస్కారంకోసం కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జక్కుల రాములు, భూక్యా శ్రీను, కేశవరావు, దండు సురేష్, మంగ్యా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో ఉపాధి కూలి వెంకటమ్మ మృతి

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని**

**- ఉపాధి పనులవద్ద వేసవి చేపట్టాలి : కూనంనేని**



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వడదెబ్బకు గురై చుంచుపల్లి మండలం, పెనుబల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి, గిరిజన మహిళా బూరుగు వెంకటమ్మ (55) మంగళవారం మృతవాత పడింది. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పెనుబల్లి గ్రామంలోని వెంకటమ్మ గృహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వేసవి యెండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అధికారులు పనులు జరిగే ప్రాంతాల్లో వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని, వారికి కావాల్సిన రెస్టు షెల్టర్లు, టెంట్లు, త్రాగునీరు, ఓఆర్ఎస్, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. జరిగిన సంఘటనను ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మృతురాలి కుటుంబ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20లక్షల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఉపాధి అధికారులు పనులు జరిగే క్షేత్రాలను సందర్శించి పనులను, రక్షణచర్యలను పర్యవేక్షించాలని కోరారు. జిల్లా కలెక్టరుతో తోపాటు సంబంధిత జిల్లా అధికారులు ఉపాధి పనులపై ద్రుష్టి సారించి కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలకు ఆదేశించాలని కోరారు. నివాళులర్పించినవారిలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి రెడ్డి శ్రీను, నర్సింహారావు, భూలక్ష్మి, భద్రమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి

**- వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) – వేసవి కాలం దృశ్య మండలంలోని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వైస్ ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. వేసవికాలం దృశ్య ఎండల త్రీవ్రత అధికంగా నమోదవడంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం పూట బయటికి రావద్దని, ప్రసవం అయిన తర్వాత మహిళలకు వచ్చే సమస్యల పరిష్కారం కోసం పీహెచ్సీలో ప్రతి గురువారం అమ్మ కోసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రసవం అయిన సంవత్సరం వరకు ఆరోగ్య సమస్యలు ఉంటే పరీక్షలు చేయించుకొని చికిత్స చేయించుకోవచ్చని ఎర్రగుంట పిహెచ్సి వైద్యురాలు ప్రియాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే మహాలక్ష్మి, ఎంపీటీసీలు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోడుభూముల సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన కొమ్ముగూడెం పోడు రైతులు:
- అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



**అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్ )–** మండలం కొమ్ముగూడెం గ్రామం వాసులు పోడు భూముల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని ప్రజా భవన్ లో కలిసి వినతి పత్రం అందజేసారు. పోడు రైతులు తమ గోడును ఎమ్మెల్యే కి విన్నవించుకుంటూ.. తాము గత కొన్ని సంవత్సరాలుగా అనగా 2000 సం!! పూర్వం నుండి సాగు చేసుకుంటున్న భూములు, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోడు పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తామని చెప్పి చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, కష్టపడి సాగుచేసుకునే భూముల్లో ఫారెస్ట్ అధికారులు జమాయిలు మొక్కలు నాటడం కోసం ఘాతాలు తీసే ప్రయత్నం చేస్తుండగా అట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ రామకృష్ణ,గొల్లపల్లి నరేష్ కుమార్,పోడు భూముల బాధితులు పూనెం కోటయ్య, సొందె రమేష్, సమ్మయ్య, మురికిపూడి నరసింహారావు, మురికిపూడి పెంటయ్య, కురసం రాములు, సోడే జోగయ్య, ఎల్లబోయిన నాగరాజు, కట్టం రాము, ఉకే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సీఎస్ కు కలెక్టర్ ఘన స్వాగతం





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– శ్రీరామనవమి నేపథ్యంలో భద్రాచలం వెళ్లేందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని సారపాకలోని ఐటీసీ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పూలమొక్కను అందించి ఘనస్వాగతం పలికారు. ఆమెతో పాటు సమాచార, దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు, ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఆమె పోలీసు గౌరవవందనం స్వీకరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి బయలుదేరి వెళ్లారు.

# ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలి

**–సీపీఐ ఎంఎల్ ఎన్డీ నాయకులు పున్నం చందర్**



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం కాదని కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పున్నం చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం మద్దతు ధర బూర్గంపాడు మార్కెట్ యార్డులో అమలు కావడంలేదని, ఇక్కడ కొందరు మధ్య దళారులు ప్రవేశించి రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే రైతులు 70శాతం వరిధాన్యాన్ని ప్రయివేటు దళారులకు అమ్ముకున్నారని, మార్కెట్ కు వచ్చే ఇప్పటి రైతులకైనా రూ.500 బోనస్ ఇవ్వాలని, మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డుల్లో కొన్ని ఆంక్షలు విధించి రైతులకు సంబంధించి పంటలు యార్డులో తీసుకురావద్దని యార్డులో అమ్ముకుంటనే రైతులు తమ ట్రాక్టర్లతో మార్కెట్ కు రావాలని సంబంధిత అధికారులు చెబుతున్నారని ఆరోపించారు.

## పేటలో బిజెపి మండల నాయకుల సమావేశం



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేటలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు బండారు చందు ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ హాజరు అయ్యారు. ఈ క్రమంలో బూత్ కమిటీ లపై సమీక్ష నిర్వహించిన అనంతరం రంగా కిరణ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ మూడో సారి ప్రధాన మంత్రి కాబోతున్నారని అన్నారు. బిజెపి పార్టీ అశ్వారావుపేట మండలంలో గతంలో కన్నా బాగా బలపడిందని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని మండల నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు ముసల్లయ్య, జిల్లా కోశాధికారి ఎస్‌వివిటి కొండా, జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపొల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు జల్లిపల్లి అరవింద్, కలకోటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి సగర వంశస్తుల పట్టు వస్త్రాలు

**–భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రతో తరలివచ్చిన సగర సంఘం..**
**–పట్టు వస్త్రాలు, తలంబ్రాలతో భద్రాచలంలో సగరుల ర్యాలీ..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి సగర వంశస్తులైన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకులు మంగళవారం పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వడి బియ్యం స్వామివారికి అందజేశారు. తాము శ్రీరాముని వంశస్థులము సగరులమని భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పది రోజులపాటు పాదయాత్ర చేపట్టి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను భద్రాచలం పురవీధులలో మంగళ వాయిద్యాలతో ఊరేగించి స్వామివారి దేవాలయం పూజారులకు అందజేశారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరామచంద్రుని వారసులుగా ఇకముందు ప్రతి సంవత్సరం కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తామే భద్రాచలంలో జరిగే కళ్యాణానికి అందజేస్తామని తెలిపారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సలహాదారులు కేపీ రామ్ సగర, యాదాద్రి సగర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కేపీ రాములు సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ సలహాదారులు చాతిరి వెంకట్రావు సగర, రాష్ట్ర నాయకులు దిండి శేఖర్ సగర, దామోదర్ సగర, చీర్ల విష్ణు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోదల రవి సగర, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి సగర, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి రవి సగర, యాదాద్రి జిల్లా అధ్యక్షులు బూరుగుపల్లి నరసింహ సగర, గద్వాల జిల్లా అధ్యక్షులు మిరపకాయల వెంకటేష్ సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర, సీనియర్ సంఘం నాయకులు ఉప్పరి మల్లేశం సగర, నరసింహ సగర, రవి సగర తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు....

**–రైతుల పొలాల వద్ద ఉన్న మోటార్లను టార్గెట్ చేస్తున్న దొంగలు....**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండలం మొండికుంట లో రైతు పర్శిక భాస్కర్ (కౌలు రైతు ) పొలం వద్ద గత అర్ధరాత్రి దొంగలు పంట పొలానికి నీటి కోసం పెట్టిన విద్యుత్తు మోటర్ ను దొంగలించారు. వివరాల్లోకి వెళితే... రోజులాగే ఉదయాన్నే రైతు భాస్కర్ తన పంట పొలానికి నీళ్ల పెట్టడం కోసం మోటర్ వద్దకు వెళ్లేసరికి విద్యుత్ సరఫరా వైర్లను కట్ చేసి మోటర్ ను దొంగలు ఎత్తుకెళ్లారని గత ఆరు నెలల కాలంలో రెండు మోటర్లని దొంగలు తన పంట పొలం వద్ద నుండి ఎత్తుకెళ్లారని రైతు భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో "బెల్లం పానకం" పంపిణీ

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– శ్రీరామనవమి' పర్వదినం సందర్భంగా మణుగూరు మండల సమితి సింగారం శ్రీ కోదండ రామలయం లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం "బెల్లం పానకం" పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం తెలిపింది. కావున మున్నూరు కాపు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇవ్వదలుచుకున్న శ్రీరామ భక్తులు 9440757551 ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని కోరారు.




# అగ్ని ప్రమాదంలో పండ్లు ఫలాల దుకాణం దగ్ధం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (16) :**



పట్టణంలో మెయిన్ రోడ్డు రాజ్యలక్ష్మి సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్నటు వంటి ఫేక్ నసీర్ పాషా పండ్లు ఫలాల దుకాణం అగ్ని ప్రమాదానికి దగ్ధం అయ్యాయి . అందులో భాగంగా ప్రక్కన ఉన్నటువంటి పంచర్ టైర్ దుకాణం కొలిమి దుకాణం, సోడా దుకాణం లకు ప్రమాదం జరిగింది. కల్లూరు మెయిన్ రోడ్ లో తెల్లవారు జామున సుమారుగా తెల్లవారు జామున 5 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగిందని, అన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, క్లుప్తంగా జరిగిన విషయాన్ని, సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి చరవాణి ద్వారా విషయాన్ని వారు వివరించడం జరిగింది. జరిగిన నష్టం భారీగానే ఉందని, పండ్ల దుకాణంలో వివిధ రకాల పండ్లు ఫలాలు ఉన్నాయని, అవీ కూడా చాల విలు వైనవని యజమాని తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన దయానంద్ గ బాధితుల కు తగిన న్యాయం తప్పకుండా చేస్తానని బాధితులకు మట్టా హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. చిరు వ్యాపారులైన యజమానులు షేక్ నషీర్ భాషా ని నెహ్రూ ని ఆకుల ప్రసాద్ ని ప్రమాద వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్ర రావుసీనియర్ నాయకులు యాకూబ్ అలీ, బైర్ల కాంతారావు, మంచాల గురవయ్య, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేత

**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (16) :**

మండల పరిధిలోని తాల్లూరు వెంకటాపురం గ్రామంలో చెరువు పూటిక తీత పనుల్లో భాగంగా, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మంగళ వారం గ్రామ సెక్రటరీ జి లావణ్య ఆధ్వర్యంలో కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గ్రామ పంచాయితీ మాజి సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు చేతుల మీదుగా వారు అందజేశారు. అనంతరం శేషగిరిరావు మీడియాతో మాట్లాడుతూ, రోజు రోజుకు పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల బాటసారులు, ప్రయాణికులు,ఉపాధిహామీ కూలీల ఎండలు కారణంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే దృక్పథంతో ఇటువంటి నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. సెక్రటరీ లావణ్యను శేషగిరి,అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తోటకూర శేషగిరిరావు,గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు,పీ జొన్నలగడ్డ బాలరాజు పంచాయితీ సిబ్బంది, మిద్దె వెంకటేశ్వర్లు, మోదుగు, ప్రవీణ్ పోచవరం సొసైటీ మాజీ సభ్యులు రామిశెట్టి కృష్ణయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ మోదుగు బాబు, మోదుగు యేసురాజు , మర్శకట్ల ధాసురావు కందిమళ్ళ విజయభాస్కరావు బీరెల్లి జమలయ్య, నీలం రాము శేషగిరిరావు అనుచరులు, అరిగెల యోహాను,రామిశెట్టి నాగేశ్వరరావు, అరిగెల రాంబాబు, అరిగెల కృపాకర్, అరిగెల అబ్రహం , ఉపాధి హామీ కూలీలు విరివిగా పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి సుధా చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 16 సూర్య న్యూస్**

ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఓ పేద కుటుంబానికి సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. పట్టణానికి చెందిన షేక్ లాల్ మియా వృత్తిరీత్యా దినసరి కార్మికుడు.కొద్దిరోజులుగా సరైన పని లేక ఇంటి వద్ద ఉంటున్నాడు. పూట గడవడం కూడా కష్టమైపోతోంది.అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో అతని పరిస్థితి తెలుసుకున్న సుధారాణి ఆ కుటుంబానికి బియ్యం, నెలకు సరిపడా నిత్యవసరాలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.








## చేతబడి నెపంతో వ్యక్తి పై దాడి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామానికి చెందిన బండి రాములు అదే గ్రామంలో కుంజ శివ దినకర్మకు వెళ్లగా అక్కడ కుంజా శివ అక్క సున్నం పోతమ్మ, కుంజా రాములు కుంజ వెంకటేష్ కుంజా లక్ష్మి కుంజా జయమ్మ అనువార్లు కుంజ శివ కి చేతబడి చేసి మరణానికి కారణం అయినారని నెపంతో బండి రాములు, పద్యం బాబురావు ను చేతులతో కొట్టి కాళ్లతో తన్ని బండ బూతులు తిట్టి చేతుల్లో నిప్పులు పోసి పళ్ళు పీకడానికి ప్రయత్నించారని దరఖాస్తు ఇవ్వగా పైన తెలిపిన ఐదుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఉమామహేశ్వర రావు ను సత్కరించిన ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 16, సూర్య న్యూస్**

టైలర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పి ఉమామహేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని టైలర్స్ యొక్క సమస్యలను వారికి వివరించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు అనంతరం యూనియన్ అధ్యక్షుడు సత్య టైలర్స్ ఉమామహేశ్వరరావు ను శాలువాతో సత్కరించారు. కమిటీ అధ్యక్షుడిగా అల్లాడి రాముని నియమించారు. ఈ కార్యక్రమంలో తులసి ఎం శ్రీనివాసరావు వేణి లలిత ఎస్ కే సుభాని ఏ వెంకటాచారి కే శ్రీనివాసరావు ఏ సుబ్బారావు పాల్గొన్నారు.

## తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి




**సత్తుపల్లి టౌన్, ఎప్రిల్ 16, సూర్య న్యూస్**

తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి కి దేశ , విదేశాలలో ఆదరణ లభించడం మనకు గర్వకారణమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేంద్ర సింగ్ జాదవ్ అన్నారు.విశ్వశాంతి విద్యాలయంలో గత కొద్ది నెలలుగా కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాంప్రదాయ దుస్తులతో జరిగిన జరిగిన నృత్య ప్రదర్శన పోటీలో పాల్గొన్న వారిని యోగేంద్ర సింగ్ జాదవ్ ప్రశంసా పత్రాలతో అభినందించారు. నృత్య శిక్షకురాలు అనూష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు అలరించాయి. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, రంగస్థల కళాకారుల ఐక్యవేదిక నిర్వాహకులు రంగపురి వెంకటేశ్వరరావు, నృత్య నాట్యాచారిని అనూష మాట్లాడుతూ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నృత్యం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వినోద్ రావు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఒక్క అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధి అంటే ఏమిటో ఖమ్మం ప్రజానీకానికి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి వినోద్ రావు అన్నారు. ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోదరావు ఎన్నికల ప్రచారంలో బాగంగా పెనుబల్లి మండలం వి.యం. బంజర ఆర్య వైశ్య వర్తక సంఘం సభ్యులను కలిసి తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, అమలు పరుస్తున్న పథకాలు, దేశం, ధర్మం పట్ల ఉన్న నరేంద్ర మోడీ ప్రతినిధి గా ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజరిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శిలు నాయుడు రాఘవ రావు, మున్న మిశ్రా, పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్ర నరసింహ రావు, అధికార ప్రతినిధి పడిగల మధు సూదన రావు, జిల్లా కిసాన్ మోర్చ చావ్వా కిరణ్,జిల్లా ప్రధనకార్యదర్శి శ్యామ్ రాథోడ్, మండల ప్రధాన కార్య దర్శి ఒరుగంటి రాము, ఎస్సీ మోర్చ పేర్ల మహేష్ యస్టి మోర్చ బాణోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలు అభివృద్దే లక్ష్యంగా పని-చేయాలి





**–తెలంగాణ సర్కార్ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన కుటుంబాలు అభివృద్దే లక్ష్యంగా భద్రాచలం ఐటీడీఏ పని చేయాలని తెలంగాణ సర్కార్ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్నారు.మంగళవారం భద్రాచలం విచ్చేసిన నేపథ్యంలో భద్రాచలంఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్‌తో కలిసి ఐటీడీఏ నుండి గిరిజనలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనుల అభివృద్ధి గురించి పూర్తి వివరాలు అడిగి గిరిజనులకు ఐటీడీఏ ద్వారా అందిస్తున్న వివిధ పథకాలపై ఆమె సమీక్షించారు. ఐటీడీఏ కార్యాలయానికి వచ్చిన చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైను స్వాగతం పలికారు.అనంతరం, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంచి నీటి గురించి స్పెషల్ ఆఫీసర్ సురేంద్రమోహన్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ గిరిజనుల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ గిరిజన కుటుంబాలలోని గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన బోధనతో పాటు మెనూ ప్రకారం అందించాలని గిరిజన విద్యార్థులు ప్రైమరీ నుంచి వారి యొక్క విద్య పటిష్టంగా ఉండాలని ఆదేశించారు.అలాగే గిరిజనుల సేకరిస్తున్న అటవీ ఫలాలు మధ్య దళారులు పాలు కాకుండా జిసిసి అధికారులు నేరుగా డిఆర్ డిపోలకే విక్రయించేలా చూడాలని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో గ్రామాల వారీగా ఇప్ప పూల నర్సరీలను ఏర్పాటు చేయాలని దాని ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించవచ్చని ఆమె సూచించారు.బడి ఈడు పిల్లలు బయట ఉండకుండా అందరిని పాఠశాలల్లో చేర్పించాలని ఆశ్రమ పాఠశాలల్లో టీచర్లు స్థానికంగా ఉండి గిరిజన విద్యార్థులకు విద్యాబోధనలు నేర్పించాలని అన్నారు. రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి తప్పనిసరిగా ఎన్ ఆర్ సి లో చేర్పించి న్యూట్రిషన్ అందించే విధంగా చూడాలని , కొండ రెడ్ల గ్రామాలకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కలిపించాలనితెలిపారీ. గిరిజన గ్రామాలలోని పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు సబ్ సెంటర్లు పీహెచ్సీలు గ్రామపంచాయతీలను సంబంధిత అధికారులు పర్యటనలకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని సిబ్బంది క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.. గిరిజనుల పోడు భూములకు సంబంధించిన సమస్యలు తప్పనిసరిగా త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. జిసిసి ద్వారా ఏర్పాటుచేసిన నిత్యవసర వస్తువుల స్టాలును సందర్శించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ డి ఎం జిసిసి విజయ్ కుమార్ ఎస్ ఓ సురేష్ బాబు డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఆర్‌సిఓ గురుకులం ప్రసాదరావు ,ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు) జిల్లా నాయకులు డి.ప్రసాద్ , ఎట్టి నరసింహారావులు మంగళవారం డిమాండ్ చేశారు. మండలంలోని బోడు పంచాయితీ పరిధిలోని వివిధ గ్రామాల ఉపాధిహామీ కూలీలను సమస్యలను అడిగి తెలుసుకొని వారు మాట్లాడారు. వేసవికాలంలో జీవనం కొరకు ఉపాధి పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, అనేక రకాల సమస్యలతో కూలీలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ 750 ల కూలి ఇవ్వాలని, పని ప్రదేశంలో మంచినీరు, టెంటు, వైద్య సదుపాయం కల్పించాలని, పలుగు పార, తట్టలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులకు తగ్గకుండా పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అందులో భాగంగానే సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదని, ప్రభుత్వ ఈ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూనెం. లక్ష్మయ్య, ఈసాల లాలాయ్య, పూనెం రామచంద్రు, ఎట్టి సురేష్, బాలరాజు, సీతమ్మ, యశోద, సారమ్మ, బాలమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ దరఖస్తు గడువు పెంపు.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – కోయగూడెం సింగరేణి ఆధ్వర్యంలో ఓపెన్ కాస్ట్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణగతంలో ఇచ్చిన దరఖాస్తు గడువును ఈనెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. ఇల్లందు ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల, సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని పొడిగించడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్,ఎంటర్ ప్రేన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోరాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. కాస్మోటాలజీ కోర్సుకు ఇలాంటి విద్యా అర్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఒక్కొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఇల్లందు ఏరియాకు చెందిన 18 నుండి 42 వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా ఈనెల 30లోపు దరఖాస్తులు చేసుకొని, ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్, ఇల్లందు ఏరియా యం.వి.టి.సి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇల్లందు ఏరియా పరిసరాలు ప్రాంతాల యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను దీవించండి

–భద్రాచల పట్టణంలో ఊపందుకున్న ప్రచారం

–మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి..



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచల పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలు దీవించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రజలు కోరుకున్నటువంటి ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాడని అన్నారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల మనిషి మాజీ, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ను దీవించండి ఆశీర్వదించి గెలిపించమని కోరారు ...అధిక మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేంద్రం నుంచి కూడా అభివృద్ధిని తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుకై గడపగడపకు వెళ్లి ప్రజలకు సమస్యలను తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నెం రామిరెడ్డి, ఉబ్బ వేణు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ కు డాక్టరేట్

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –ఉస్మానియా యూనివ ర్సిటీ (ఓ.యు) క్యాంపస్ సైన్స్ కాలేజీ వృక్షశాస్త్రం విభాగంనుంచి సూరం. శ్యామ్ ప్రసాద్ కు పీ. హెచ్. డి (డాక్టరేట్) డిగ్రీ లభించింది. వృక్షశాస్త్రం అధ్యాపకురాలు డాక్టర్. పి.ఆర్ సుషమ పర్యవేక్షణలో "అర్బస్కులర్ మైకోరైజల్ శిలీంధ్ర భాగస్వామ్యంతో డయోస్పైరోస్ మెలనోక్సిలాన్ లో విత్తన అంకురోత్పత్తి ప్రభావం మరియు పత్రాలలో ఫైటోకెమికల్ విశ్లేషణ అధ్యయనం"అనే అంశంపై శోధనకు ఉస్మానియా యూనివర్సిటి డాక్టరేట్ ప్రకటించింది. 14 ఏళ్లుగా అధ్యా పక వృత్తిలో కొనసాగుతున్న శ్యామ్ ప్రసాద్ ప్రస్తుతం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వృక్షశాస్త్రం బోధి స్తున్నారు. శ్యామ్ ప్రసాద్ కు డాక్టరేట్ పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. జాన్ మిల్టన్ , వైస్ – ప్రిన్సిపాల్ డి. భద్రయ్య , డాక్టర్ నరేందర్ రెడ్డి డాక్టర్. డి.వీరన్న, , డాక్టర్ .కామేశ్వరి రావు, డాక్టర్.నాగ సమీరా, డాక్టర్. ఏ.శ్రీను ,అధ్యాపక బృందం విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ పార్టీలో ముసలం

- బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్య నాయకులు డుమ్మా..
- పార్టీ నామినేటెడ్ పదవులను అనుభవిస్తున్నవారు సైతం డుమ్మా..
- వీరి తీరుపట్ల రాష్ట్ర జిల్లా నాయకత్వం అసంతృప్తి.
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు సీనియర్ కార్యకర్తలు




చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, బిఆర్ఎస్ పార్టీలో ముసలం మరోసారి బయటపడింది. రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై సోమవారం చంద్రుగొండ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు కొంతమంది డుమ్మా కొట్టడంతో సమావేశానికి వచ్చిన పార్లమెంట్ అభ్యర్థి నామ, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా, జిల్లా నాయకులు సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారం ఎక్కడ ఉంటే మేము అక్కడే ఉంటాము అన్న చందాగా పార్టీ పదవులు అనుభవిస్తూ చివరకు పార్టీ కష్టకాలంలో ఉంటే కాపాడుకోవాల్సిన సమయంలో పార్టీ కార్యక్రమాలకు రాకుండా మౌనంగా ఉండటంపై అటూ ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పార్టీ ప్రధాన పదవుల్లో ఉన్నవారు, ప్రజా ప్రతినిధులు నామినేట్ పదవుల్లో ఉన్న వారు సైతం సమావేశానికి డుమ్మా కొట్టడం గమనార్హం. ముఖ్యంగా నామా నాగేశ్వరరావు చొరవతో జిల్లాలో నామినేట్ పదవి అనుభవిస్తున్న వారు సైతం డుమ్మా కొట్టడం. అతను సోషల్ మీడియాలో పెట్టే ఇమేజ్ పోస్టులో సైతం కెసిఆర్, కేటీఆర్, నామ, ఫోటోలు సైతం తీసివేయడం పై పార్టీ ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డుమ్మా కొట్టిన వారిలో జిల్లా కోఆప్షన్, మండల కో ఆప్షన్, చంద్రుగొండ మండల ప్రధాన కార్యదర్శి, చంద్రుగొండ జడ్పిటిసి, అన్నపురెడ్డిపల్లి ఎంపీపీ, చంద్రగొండ వైస్ ఎంపీపీ, దామరచర్ల, రావికంపాడు, పెంట్లం, ఎర్రగుంట, ఎంపీటీసీలు, గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్, సొసైటీ డైరెక్టర్లు, జిల్లా యువజన నాయకులు, పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఈ సమావేశానికి డుమ్మా కొట్టడం గమనార్హం.. ఇది ఇలా ఉండగా కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులకు, సన్నితంగా ఉండటంతో పాటు సోమవారం చంద్రుగొండ లో జరిగిన బిజెపి ప్రచార కార్యక్రమంలో కొంతమంది బిఆర్ఎస్ గ్రామస్థాయి నాయకులు పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. అలాగే కొంతమంది నాయకులు ప్రస్తుత మంత్రులు, భట్టి, తుమ్మల, పొంగులేటి తో టచ్ లో ఉన్నారని. త్వరలోనే వారు కూడా వారి సలహా మేరకు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని గ్రామాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనా పది సంవత్సరాలు పార్టీ పదవులు, పార్టీ గుర్తు పై గెలుపొందిన ప్రజా ప్రతినిధులు, వారి స్వలాభం కోసం నమ్ముకున్న కార్యకర్తలను, గ్రామస్తులను, మోసం చేయడమేనని ఇది ముమ్మాటికి నమ్ముకున్న వారిని ద్రోహం చేయడమేనని. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు పార్టీ సీనియర్ కార్యకర్తలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిజాయితీగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయాలని సూచిస్తున్నారు.

# అంగన్ వాడీ కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలి

-బీజేపీ పార్టీ మహిళ మోర్చ"





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- అంగన్ వాడీ కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చెప్పట్టాలని పాల్వంచ బీజేపీ పార్టీ మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలు నందిగం వెంకరమణ ఆధ్వర్యంలో పాల్వంచ సిడిపిఓ కార్యాలయం లో ఫిర్యాదు చెయ్యడం జరిగినది. అనంతరం వెంకటరమణ మాట్లాడుతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం, మండలం లోని అంగన్వాడీ కేంద్రాల ల్లో నీరు పేద గర్భిణీ స్త్రీ లకు, నీరు పేద పిల్లలకు ఇచ్చే పోషకాహారం కోడి గుడ్లు సమయానికి రావడం లేదన్నారు. ముఖ్యంగా పేద పిల్లలకు, గర్భిణీ స్త్రీ లకు అంగన్ వాడీ కేంద్రాల లో పెట్టె భోజనం లో కూడ నాణ్యత ఉండటం లేదని, అదేవిధంగా గర్భిణీ స్త్రీ లకు చిన్న పిల్లలకు అంగన్ వాడీ కేంద్ర లలో ఇచ్చే కోడి గుడ్లు చాల చిన్నవి గా ఉంటున్నాయన్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు కూరగాయలు, కోడి గుడ్లు సప్లయ్ చేసే కాంట్రాక్టర్ కావాలనే ఉద్దేశపూర్వకంగా చిన్న సైజు లో ఉండే కోడి గుడ్లు సప్లై చేస్తున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేద గర్భిణీ స్త్రీ, చిన్న పిల్లల కోసం వారికీ పౌష్ఠిక ఆహారం అందించాలని అంగన్ వాడీ కేంద్రాలలో పిండి,భోజనం,కోడి గుడ్లు,పాలు అందిస్తుంటే మధ్యలో దళారీ వ్యవస్థ వాటిని దోచుకొని నాణ్యత లేని ఆహారం, చిన్న సైజు కోడి గుడ్లు ఇస్తున్నారన్నారు. కావున పాల్వంచ లోని అన్ని అంగన్ వాడీ కేంద్ర లలో సమయానికి గర్భిణీ స్త్రీ లకు, చిన్న పిల్ల లకు ఇచ్చే ఆహారం ఇవ్వాలని అదేవిధంగా కోడి గుడ్ల విషయం లో కూడ విచారణ జరిపి పేద గర్భిణీ స్త్రీ , పేద చిన్న పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న దళారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామనన్నారు. లేని యడల బీజేపీ పార్టీ మహిళ మోర్చ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నాగలక్ష్మి, బానోత్ అనురాధ, గార్లపాటి మంగ,యక్షిత లు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక మాలోత్ కవిత

- ఆరు గ్యారంటీలను గాలికి వదిలిన కాంగ్రెస్
- మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిని కవిత గెలుపు తథ్యం
-ఎన్నికల ఇన్చార్జి తక్కల్లపల్లి రవీందర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న మాలోత్ కవితని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకై ప్రజా సమస్యల కోసం పోరాడుతుందని మహబూబాద్ పార్లమెంటరీ ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక అయితా ఫంక్షన్ హాల్లో జరిగిన ఇల్లందు మండల పట్టణ,కామేపల్లి టేకులపల్లి, మండలాల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలోనే ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి చెందిందని, అనేక సంక్షేమ పథకాల అమలు కోసం కేటాయించిన నిధులనే ప్రస్తుత పాలకులు తమవని చెప్పుకోవడం సిగ్గుచేటని వారన్నారు. కళ్యాణ లక్ష్మి, రైతుబంధు లాంటి పథకాలకు తిలోదకాలు ఇచ్చారని వారు విమర్శించారు. 6 గ్యారంటీ పథకాలు అంటూ ప్రజల చెవిలో పువ్వులు పెట్టి అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పార్టీలో ఉంటూ తమ వ్యాపారాలను సజావుగా నడుపుకున్న కొందరు స్వార్థపరులు పార్టీని వీడిపోయారని, నిక్కచ్చి గల పార్టీ కార్యకర్తలే కెసిఆర్ కు అండదనలుగా ఉంటూ మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటున్నారని వారు అన్నారు. ఇల్లందు పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు తప్ప కొత్తగా వచ్చిన ఏమీ లేదని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హర్సింగ్ నాయక్ అధ్యక్షత వహించగా మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోత్ బిందు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పుట్టింది గల రాజేందర్, టీబీజీకేఎస్ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్, ఉద్యమ నాయకులు సిలువేరి సత్యనారాయణ, దేవిలాల్, అంతోటి అచ్చయ్య, లక్కి నేనీ శ్యామ్, రేణుక ,శీలం రమేష్,పరుచూరి వెంకటేశ్వరరావు, పివి కృష్ణారావు, నబి, లాల్ సింగ్ ,కృష్ణ ప్రసాద్ మున్సిపల్ కౌన్సిలర్లు సిలువేరు అనిత, జే కే శ్రీను, ఆజాం, కటకం పద్మావతి, కడగంచి పద్మ, కాబోలు స్వాతి, తార, చీమల సుజాత, తోట లలితా శారద, టిఆర్ఎస్ నాయకులు గి న్నారపు రాజేష్, లతోపాటు మూడు మండలకు కు చెందిన కార్యకర్తలు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సివిల్స్ లో సత్తా చాటిన 51 మంది ముస్లింలు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - యూపీఎస్సీ మంగళవారం నాడు ప్రకటించిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో 50 మంది ముస్లిం అభ్యర్థులు తమ సత్తా చాటి పలు సర్వీసులలో నియామకాలు పొందడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గతేడాది మే 28న నిర్వహించిన ప్రిలిమ్స్ లో 13 లక్షలు మంది విద్యార్థులు హాజరు కాగా,సెప్టెంబర్ 15న జరిగిన మెయిన్స్ పరీక్షలో 14,624 మంది హాజరు అయ్యారని, అందులో 1016 మంది పలు సర్వీసులలో ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో వీరి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతేకాకుండా లక్ష్యంతో ముందుకు సాగితేనే ఎంచుకున్న రంగాల్లో విజేతలుగా నిలుస్తారని తెలిపారు.

# సిఎన్‌ఎండికి అభినందనలు

**– పరీక్షల్లో ప్రశ్న పత్రాలు తెలుగులో కూడా ఉండాలి**
**– విజిలెన్స్ పేరుతో వారసత్వ ఉద్యోగ కల్పనలో వేధింపులు తగ్గించాలి**
**– బిఎంఎస్ నాయకులు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో ఈ 23–24 ఆర్థిక సంవత్సరంలో వారి నాయకత్వం లో 70 మిలియన్ టన్నుల బొగ్గు అత్యధిక ఉత్పత్తి, 69 మిలియన్ టన్నుల బొగ్గు అత్యధిక రవాణా చేసి రికార్డు సృష్టించడంతో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సింగరేణి సి అండ్ ఎండి బలరాంనాయక్‌ని అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేశారు. మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో సిఎండిని కలిసి మాట్లాడారు. సింగరేణిలో జరిగే వివిధ రిక్రూట్మెంట్లలో ఇంగ్లీషుతో పాటు తెలుగులో కూడా ప్రశ్న పత్రాలు ఉండే విధంగా తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా వారిని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కంపెనీ వ్యాప్తంగా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మెడికల్ అన్ఫిట్ వారసుల ఉద్యోగాల కల్పనలో విజిలెన్స్ ఎంక్వయిరీ లో అవకతవకలు ఉన్నాయని ఉద్యోగము కల్పించడం లేదన్నారు. అట్టి వాళ్లలో 25 లక్షల డబ్బులు తీసుకోవడానికి ముందుకు వచ్చిన అది కూడా ఇవ్వకుండా కార్మికులను వేదనకు గురి చేస్తున్నారని, అటువంటి వారిని వెంటనే సెటిల్మెంట్ చేయాల్సిందిగా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సిఎండి మాట్లాడుతూ త్వరలోనే పరిష్కరిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవనాయక్, సింగరేణి కోల్మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్ కుమార్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ.కృష్ణారెడ్డి, రాంసింగ్, శ్రీసుందర్,పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి కే ఖమ్మం పార్లమెంట్ స్థానం కేటాయించాలి

**–మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – కాంగ్రెస్ అసెంబ్లీ స్థానాలు 10కి,10 గెలిపించిన పొంగులేటి తనయుడు ప్రసాద్ రెడ్డి కే ఖమ్మం పార్లమెంట్ స్థానం కేటాయించాలని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.మంగళవారం జోగారావు మీడియా విలేఖర్లతో చరవాణిలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి మొండి ధైర్యంతో, కార్యకర్తలందరిని ఏకం చేసి, 4లక్షల కార్యకర్తలతో మీటింగ్ పెట్టి,కాంగ్రెస్ పార్టీనీ గెలిపించుకున్నారన్నారు. 10 కాంగ్రెస్ అసెంబ్లీ స్థానాలు గెలిపించి పొంగులేటికి కానుకగా ఇచ్చిన కార్యకర్తలు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావటానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావటానికి కృషి చేసారన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే,రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకొనే పొంగులేటి తనయుడు ప్రసాద్ రెడ్డికి ఖమ్మం పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే, అత్యధిక మెజార్టీతో ప్రసాద్ రెడ్డిని మాదిగ సామాజిక వర్గం ఓట్లు వేసి గెలిపిస్తుందని తెలిపారు. మాదిగలకు 12%రిజర్వేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారానే సాధ్యం అని తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని పొంగులేటి తనయుడు ప్రసాద్ రెడ్డికే టికెట్ కేటాయించాలని కోరారు.

## కొమరం భీం కాలనీ లో మంచినీటి సమస్య పరిష్కరించాలి



**– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు సిపిఎం వినతి.**

చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూ స్)– చుంచుపల్లి మండలం కొమరం భీం కాలనీ లో పేదలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు కోరారు. మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులతో మాట్లాడారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, కొమరం భీం కాలనీ వాసులు బాలు, జబ్బ సంధ్యారాణి, నాగదుర్గ, రాములు, కొమరం వెంకటేష్,రాము, జానకి దేవి,రఘు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన పాల్వంచ భజన మందిరం

**– ఘనంగా స్వామివార్లకు అభిషేకం, పసుపు, తలంబ్రాల కార్యక్రమాలు**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – శ్రీ సీతారాముల వారు ఈ ప్రాంతం మీదుగా వెళ్ళినప్పుడు నడిచిన నేలయే మన భజన మందిరము అని చరిత్రలో ఉన్న ఆధారంగా తెలుస్తుంది అలాంటి నేల యందు బేధవారం సీతారామ స్వామి వారి కళ్యాణ మహొత్సవం అతి వైభవంగా జరుగుతుంది. శ్రీరామనవమికి సంబంధించిన ఏర్పాట్లు అన్నీ కూడా మంగళవారం శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణం వేడుకల ఏర్పాట్లను ఆలయ ఈవో సుదర్శన్, పర్యవేక్ష కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్ గౌరవ సభ్యులు దోమల కిషోర్, లక్ష్మీపతి, లింగా రమేష్, కంటాల వెంకన్న, దోమల ప్రవీణ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ మూలవిరాట్యులకు అభిషేకం, తదుపరి సేవాదళ్ మహిళా సభ్యులచే పసుపు కొట్టుట, సీతారాముల స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలుపుట కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సేవాదళ్ మహిళా సభ్యులు, శ్రీరామనవమి కళ్యాణ పర్యవేక్ష కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఆలయ వేద పండితులు గోపాలచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ సిబ్బంది కాశయ్య, శివకృష్ణ, నరసమ్మ పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమ నిర్మాణం చేయడమే కోరం జగ్గయ్యకు నిజమైన నివాళి

**–ముద్దా బిక్షం, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం చేయడమే కోరం జగ్గయ్యకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు భిక్షం అన్నారు. మంగళవారం కొత్తగూడెం సిపిఐ ఎంఎల్ ప్రజాపందా సీనియర్ నాయకుడు కోరం జగ్గయ్య సమస్మరణ సభ కొత్తగూడెం పార్టీ ఆఫీసులో డివిజన్ కార్యదర్శి మాచర్ల సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పార్టీ రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ జగ్గన్న కొత్తగూడెం డివిజన్లో వ్యవసాయ కూలీలు, రైతులు, ఆదివాసి గిరిజనులు, నిరుపేదలు ఎదుర్కునే ప్రతి సమస్యపై పార్టీ తీసుకునే కార్యక్రమాల్లో ప్రజలను కదిలించడంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. సుజాతనగర్, చంద్రుగొండ మండలాలో పేద ప్రజలను సమీకరించి భూమిలేని పేదలకు పోడు భూములు మెరికించి పార్టీ ఆధ్వర్యంలో పంచి పెట్టడం జరిగిందని ఆ పోరాటాలకు జగ్గయ్య నాయకత్వం వహించారన్నారు. చదువు లేకపోయినా పార్టీ డైరెక్షన్లో నీతిగా నిజాయితీగా ధైర్యవంతంగా పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. జగ్గయ్య అనారోగ్యంతో మరణించడం వారి కుటుంబానికి కాకుండా పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని దేశంలో వర్గాలు లేని వర్గ రహిత సమాజం కోసం సమ సమాజం కోసం జగ్గయ్య పని చేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి పోరాటంలో పాల్గొనటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. అనంతరం జగ్గన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్కృష్ణ, అంబర్లపూడి రాము, బుర్ర వెంకన్న, బొర్రా వెంకన్న, రాఘవులు, భానోధర్మ, కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్-జెంకో సిఎండిని కలిసిన పవర్ డిప్లొమా ఇంజనీర్ అసోసియేషన్

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – టిఎస్–జెంకో సిఎండి ఎస్.ఎ.ఎం.రిజ్వీని హైద్రాబాద్‌లోని విద్యుత్‌సౌదలో టిఎస్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎండి డైరీని, క్యాలెండర్‌ను, పుష్పగుచ్ఛమును అందచేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టిఎస్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్‌కు రావలసిన ప్రమోషన్ అమలు చేయాలని కోరగా సిఎండి తప్పక ప్రమోషన్స్ ఇవ్వగలమని తెలిపారు. అదేవిధంగా వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సిఎండికి వివరించారు. స్పందించిన సిఎండి తప్పక యాజమాన్యంతో మాట్లాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ&ంవర్లు, చీఫ్ అడ్వైసర్ డి.వేణుగోపాల్, కెటిపిఎస్–7వ దశ జోనల్ సెక్రటరీ శ్యామసుందరరావు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో కడు నిరుపేదరాలికి కుట్టు మిషన్ వితరణ




**ఖమ్మం సూర్య ప్రతినిధి**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు ది 16-04-2024 న లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో కడు నిరుపేదరాలైన శుక్రవారపుపేట, ఖమ్మం వాస్తవ్యురాలు శ్రీమతి డి. సరస్వతి గారికి రు 8000/- లు విలువ చేసే కుట్టు మిషన్ వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు పాయల నాగేశ్వం రావు,అవోపా క్రిష్ణమూర్తి, అత్తలూరి గోవర్ధన్, మేకా దుర్గా నాగేశ్వరరావు,గెల్లా శ్రీరామ్, కొంకి మళ్ళ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో అంబరాన్నంటిన శ్రీరామనవమి ఉత్సవాలు











**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..**

శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వడపప్పు పానకం పులిహోరలు విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో శ్రీరామచంద్రుడు మర్యాద పురుషోత్తముడని రామచంద్రుని నుండి మర్యాద మరియు సాత్వికమైన జీవనము పితృభాక్య పరిపాలన మొదలైన ఉత్తమ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని ఆ పురుషోత్తముని జీవనము మానవాళికి నిత్యము ఆచరణీయమని ఆ విధంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముని యొక్క జీవనాల నుంచి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుశిక్షితులైన సైనికుల్లా సమరోత్సహంతో పని చేయాలి

-ప్రతి గుమ్మాన్ని టచ్ చేయాలి, -కార్యకర్తలే రథసారథులు
-కార్యకర్తలపై ఈగ వాలినా సహించను, -అసమర్థ కాంగ్రెస్‌ను తరమాలి
-నామను గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి
-ప్రజలు కసితో ఉన్నారు, -అన్నదమ్ముల్లా సమైక్యంగా పని చేద్దాం
-ఖమ్మంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర











**ఖమ్మం సూర్య ప్రతినిధి**

ప్రతి కార్యకర్త సుశిక్షితుల్కైన సైనికుల్లా ప్రజా క్షేత్రంలో పని చేసి, తన విజయానికి శ్రమించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ ఖమ్మం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు.బూత్ స్థాయి, మండల స్థాయి కమిటీలు వేసుకుని, ప్రతి ఇంటికి వెళ్ళి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి, చైతన్యపర్చి ఓట్లను సమీకరించాలని పేర్కొన్నారు. ప్రతి గుమ్మాన్ని సందర్శించి,అన్నదమ్ముల్లా పని చేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు.కార్యకర్తలే పార్టీ రథసారథులని, వారి కృషి వల్లనే తమకు పదవులు వచ్చాయని,వారి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. కార్యకర్తలపై ఈగ వాలినా సహించేదిలేదన్నారు.అధికారం లేకపోయినా వారికి ఈ అయిదేళ్లు అండగా ఉండి,కష్టకాలంలో ఆదుకుంటానని చెప్పారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని, ఆ రెండు పార్టీల వారు తెలంగాణ ప్రయోజనాలు గురించి పట్టవని, ఏనాడు పార్లమెంట్‌లో తెలంగాణ గురించిన మాట్లాడలేదని, కానీ ఇక్కడకు వచ్చి, ఓట్లు మాత్రం అడుతున్నారని అన్నారు. ప్రజలు ఆలోచించాలన్నారు.ప్రస్తుత సమయంలో తెలంగాణ గొంతుకల్కై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని చెప్పారు. మాయ,మోసపు మాటలు చెప్పి 420 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చిన అసమర్ద కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని నామ అన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రహించిన ప్రజల్లో మార్పు వచ్చిందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి,సమరోత్సాహంతో పని చేయాలన్నారు.అధికారంలో లేమని అధైర్యపడొద్దని,అయిదేళ్లు మీకు అండగా ఉండి,ఆదుకుంటానని నామ భరోసా నింపారు.దేనికీ భయపడే ప్రసక్తే లేదని,ఇప్పుడే జైలుకు వెళ్ళి పార్టీ కార్యకర్తలను కలిసి,ధైర్యం చెప్పి వచ్చానని స్పష్టం చేశారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు ఇక నిశ్శబ్దాన్ని వీడి ప్రజాక్షేత్రంలోకి దూకి,నామ విజయానికి పని చేయాలని అన్నారు. కొందరు స్వార్థంతో పార్టీని వీడిపోయినా నామ నాగేశ్వరరావు కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉండి,తనను నమ్ముకున్న ప్రజలతోనే ఉన్నారని, ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఎక్కడి వారు అక్కడ ఉవ్వెత్తున కదలి,నామకు విజయాన్ని చేకూర్చాలన్నారు.జాతిపిత లాంటి నాయకుడు కేసీఆర్ అని,రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ఇప్పుడు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని,చేసిన తప్పిదాన్ని గ్రహించి,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు నాలిక్కరుసుకుని బాధపడుతూ కసిగా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కేసులకు భయపడే ప్రసక్తేలేదని, అందరం కలిసి సమైఖ్యంగా, సంఘటితంగా పని చేసి, నామ నాగేశ్వరరావును గతానికి మించిన మెజార్టీతో గెలిపించుకుందామని స్పష్టం చేశారు.నామ గెలిస్తే కేసీఆర్ సంతోషపడతారని,మనకు మంచి గౌరవం దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించి,తెలంగాణ ప్రయోజనాలు కాపాడిన నామ గెలుపు కోసం అందరం సర్వశక్తులు ఒడ్డి పని చేయాలని వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో నామ నాగేశ్వరరావును, వద్దిరాజు రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు.పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్,మోతారపు సుధాకర్, పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూనాయక్,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, వలరాజు, రుద్రగాని శ్రీదేవి, జ్యోతిరెడ్డి, గాదె అమృత, ప్రసన్న, నాగండ్ల జ్యోతి, డోలే లక్ష్మీ, సరిపూడి సతీష్, రుద్ర ప్రదీప్, తోట ఉమారాణి, జశ్వంత్, రవి, మాటేటి అరుణ, ధనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి.. నా ధ్యేయం... నామ











**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం జిల్లా అభివృద్ధి తన ధ్యేయమని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు .ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని వాసిరెడ్డి కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు అధ్యక్షతన మంగళవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు కు మండలం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు మండలంలో ప్రతి గ్రామం నుండి గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడ్డారని మరల పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కష్టపడి పనిచేయాలన్నారు గ్రామాల్లో ఉన్న నాయకులు బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకొని బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసేలా పనిచేయాలన్నారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మనం ఎక్కువగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోలేకపోయామని అన్నారు .అధికారుల ఉండి కూడా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకపోవడం వలన పార్టీకి నష్టం జరిగిందన్నారు. అసెంబ్లీ సందర్భంగా సమావేశాలు గ్రామాల్లో ఉన్న వారి కంటే ఎక్కువగా ఎక్కువగా సమావేశాలకు హాజరయ్యారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు రైతుల పంటలు కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆఖరికి ఖాళీ గోనె సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీకి జరిగిన నష్టాన్ని పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి నాయకులు కార్యకర్తలు సత్తాలన్నారు కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓట్లు అనేవి ఒక ఎన్నికకు మరో ఎన్నికకు వ్యత్యాసంగా ఉంటాయని అన్నారు కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ పార్టీని ఓడించవచ్చునని తెలిపారు . ప్రజలు ఉచితంగా వస్తుందంటే ఏదో ఆలోచిస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఉచిత హామీలు ఇచ్చి మోసం చేసిందని , ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు .కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూర్చారని , రైతులకు పంట బోనస్ రుణమాఫీ రెండు లక్షలు వంటివి ఆరోజు కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడ్డాయని వాటిని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులను ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు తాతా మధు సూదన్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు పని చేసి విజయం సాధించే విధంగా దిశా నిర్దేశిత చేశారు నాయకులు కార్యకర్తలు ఓటమిని చూసి నిరోత్సాహ పడవద్దు అన్నారు. ఓటమి శాశ్వతం కాదని తెలిపారు తెలంగాణలో చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అసలు లేదని చచ్చిపోయిందని అనుకున్న సమయంలో కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసి పార్టీని అధికారులకు తీసుకొని వచ్చారని అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు టిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం సాధించాలన్నారు .చాలామంది నాయకులు తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని దానికతెలంగాణలో తెలంగాణలో పుట్టగతులు లేవని అంటున్నారని అది నిజం కాదని నిరూపించాలన్నారు ఓటమి ఎరగని నాయకుడు నందమూరి తారక రామారావు కల్వకుర్తిలో ఓడిపోయాడని రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఎమ్మెల్యేగా ఓడిపోయాడని మరల గెలిచాడని గుర్తు చేశారు ప్రజల మనసులో ఏముందో తెలుసుకొని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గులాబీ నాయకులు కార్యకర్తలను చూసి భయపడాలన్నారు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు నుండి సంక్షేమ రాజ్యంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ సంక్షోభ రాష్ట్రంగా మార్చిందన్నారు .నాగేశ్వరరావు ఢిల్లీలో ఉన్నా కూడా ఖమ్మం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కష్టపడేవారు అని గుర్తు చేశారు , ప్రజల పక్షాన మాట్లాడే నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో ఓడిపోయినా కూడా తనకు రాజ్యసభ సీటు కేటాయించడం నామా నాగేశ్వరావు కేసీఆర్ గొప్పతనమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వెంట వెంటనే వచ్చే సర్పంచ్ ఎంపీటీసీ సొసైటీ స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు .టిఆర్ఎస్ పార్టీ ఓటమి చెందిన కూడా రాష్ట్రంలో బలమైన శక్తిగా ఉందన్నారు. అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాము ఈరోజు కుర్చీలలో కూర్చుంటున్నామంటే అది కార్యకర్తల బలమేనని అన్నారు .సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి అమలు చేశారని గుర్తు చేశారు రైతులకు కావాల్సిన పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసిఆర్ దేనిని అన్నారు .ప్రతి గ్రామానికి మంచినీటిని సాగునీటిని అందించారని కొనియాడారు కృష్ణా గోదావరి జలాలను తెలంగాణలో అన్ని ప్రాంతాలకు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వాన్నిదని అన్నారు గతంలో తెలంగాణలో ఒక పంట మాత్రమే పండేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు పంటలు పండించారని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను రైతుల ప్రజల వద్దకు తీసుకొని పోవాలన్నారు అధికారులు రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మోసం చేశారన్నారు . కేసీఆర్ రైతులకు 10,000 ఇస్తున్నాడు మేం గెలిస్తే 15000 అందిస్తామని అబద్ధాలు చెప్పారని ఆటో డ్రైవర్లకు 12,000 ఇస్తామని మోసం చేశారని అంబేద్కర్ ఆశయాలకు సాధిస్తామని దళితులను మోసం చేశారని సమాజంలోని అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీని అన్నారు టిఆర్ఎస్ గెలవాల్సిన అవసరం రాష్ట్రానికి జిల్లాకు ఉందని అన్నారు. నాకు కావలసింది నా ఖమ్మం జిల్లా అభివృద్ధి అని అన్నారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చావా రామకృష్ణ, జెడ్పిటిసి శీలం కవిత, సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, శెట్టిపల్లి మదన్మోహన్ రెడ్డి, కొండేపాటి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామకోటయ్య,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కల్లూరుకు ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయండి సారూ

**-మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (16) :**

మండలంలో రోజు రోజుకు పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల అధికంగా అగ్ని ప్రమాధాలు జరుగుతున్నాయని, అందులో భాగంగా, సత్తుపల్లి నుంచి రావడా నికి, ఫైర్ ఇంజన్ సుమారుగా, గంట సమయం పడుతుందని, అప్పటికల్లా ఈ ప్రమాదం పూర్తి స్థాయిలో జరిగి పోతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని, సత్తుపల్లి లో ఉన్న ఫైర్ స్టేషన్ ను కల్లూరు కు సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు, డాక్టర్ మట్టా దంపతులు చొరవతో, ఇక్కడకు తీసుకువస్తారని మాజీ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, సీనియర్ నాయకులు, లక్కినేని కృష్ణ మీడియాతో అన్నారు. దానికి సానుకూలంగా స్పందించిన మట్టా దంపతుల కు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్, భూక్యా శివకుమార్ నాయక్, పంతులు తురాబలి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్య కొరకు కళాశాల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**



మార్చి 2024లో పదవ తరగతిలో ఉత్తీర్ణులై ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ ఇంటర్మీడియట్ ఎంసెట్ విద్య ప్రభుత్వము ద్వారా నాణ్యమైన విద్యనందించుటకుగాను ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యార్థుల పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేరు ప్రఖ్యాతులు కలిగిన జూనియర్ కళాశాలలు / విద్యాసంస్థలు (ఫ్రెష్ రెన్యూవల్) కొరకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల కళాశాల లుఈ-పాస్ వెబ్సైట్.సి.జీ.జి.జీ. ఓ.వి.ఐ .ఎన్ నందు ఈ నెల 18 నుండి 27 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఆసక్తి కలిగిన కళాశాలలకు కావల్సిన అర్హతలు: విశాలమైన వసతి భవనములు, కనీస మౌళిక సదుపాయాలు కలిగి ఉండాలి.నాణ్యతతో నిర్మించిన భవనములు , అగ్ని నివారణ సదుపాయములు కలిగి ఉండాలి. తరగతులు నిర్వహించుటకుగాను వసతి సౌకర్యాలు కల్పించుటకుగాను ఇండోర్, ఔట్డోర్ కార్యక్రమాలు నిర్వహించుటకుగాను మంచి వసతులతో కూడిన భవనములు కలిగి ఉండాలి గడిచిన మూడు సంవత్సరములలో కళాశాల యొక్క ఉత్తీర్ణతా శాతము 90 శాతమునకుపైగా కలిగి ఉంటూ 50 శాతం పైగా ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత డిస్టింక్షన్ కలిగి ఉండవలెను. ఎంసెట్, ఐఐటి, జేఈఈ, ఏ.ఐ.ఈ.ఈ.ఈ పోటీ పరీక్షలలో అత్యున్నత ఫలితాలు సాధించిఉండవలెను. అనుభవజ్ఞులైన అధ్యాపకులు పూర్తిస్థాయి సామర్థ్యం కలిగిన ప్రయోగశాలలు కలిగి ఉండాలి. ఫాకల్టీ యొక్క సి.వి.లు పరిజ్ఞానము కమిటీ వారిచే పరిశీలింపబడును.కళాశాలల ఎంపిక విషయంలో జిల్లానందలి కళాశాలలు మాత్రమే పరిగణ నలోనికి తీసుకొనబడును. ఈ పథకం క్రింద కళాశాలలను కొనసాగి ంచుటకు కళాశాల యొక్క పలితాలు విద్యార్థుల అభిప్రాయ సేకరణ పరిగణలోనికి తీసుకోనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నటువంటి నూతన, రెన్యూవల్ కళాశాలలు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయబడుతుందని తెలిపారు.

# ఎన్నికల విధులు పట్లపూర్తి అవగాహన కలిగి ఉండాలి

**– జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి పి గౌతమ్.**







**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 16:**

ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, 85 ఏండ్లు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మూడు రోజుల పాటు, ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు హెూం ఓటింగ్ నిర్వహించబడుతుందన్నారు. హెూం ఓటింగ్ రూట్ షెడ్యూల్ ను పొలిటికల్ పార్టీలకు, పోటీచేసే అభ్యర్థులకు ముందుగా తెలియపర్చాలన్నారు. హెూం ఓటింగ్ లో ఓటింగ్ గోప్యత పాటించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను మే 4 నుండి మే 8 వరకు చేపట్టనున్నట్లు, ఇందుకై నియోజకవర్గ ప్రధాన కార్యస్థానాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఓటు ఉన్న సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేస్తారని, ఇతర నియోజకవర్గాల్లో ఓటు ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని ఆయన తెలిపారు. ప్రతిరోజు హెూం, పోస్టల్ బ్యాలెట్ ల వివరాలు సంబంధిత ఏఆర్ఓ కు సమర్పించాలన్నారు. బ్యాలెట్ పేపర్ లో ఓటింగ్ విషయమై చేయాల్సిన, చేయకూడని పనులపై ఫ్లెక్సీ ని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. స్ట్రాంగ్ రూం లు తెరవడం, మూయు సందర్భంలో ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి మీకు అండగా మేమున్నాము

## –సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దంపతులు భరోసా





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (16) :**

పట్టణంలో మెయిన్ రోడ్ మీద ప్రమాదవ శాత్తు పూర్తి గా దగ్ధమైన పండ్లు ఫలాల దుకాణం పంచర్ టైర్ దుకాణం మరియు కొలిమి, షోడా దుకాణం లను చరవాణి ద్వారా, ప్రమాదం జరిగిన తీరును , ప్రమాద నష్టాన్ని చిరు వ్యాపారుల యజమానులు షేక్ నజీర్ పాషా కి ,నెహ్రూ కి ఆకుల ప్రసాద్ కి ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, చారవాణి ద్వారా సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దంపతులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు విషయం తెలుపగా, వారు సానుకూలంగా, స్పందించి జరిగిన ప్రమాద ఘటనలు గురించి చరవాణి ద్వారా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అట్టి దుకాణాల యజమానులను, ధైర్యంగా ఉండండి మీకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,భాగం ప్రభాకర్ చౌదరి, పాప బత్తిని నగేష్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివకుమార్నాయక్, షేక్ బానోత్ పంతులు మండల రెవిన్యూ సిబ్బంది మండల యువజన నాయకులు భరత్, వంశీ, నాయక్ ,పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటాం: నామ

## –అధైర్యపడొద్దు అండగా ఉంటా : నామ





**ఖమ్మం సూర్య ప్రతినిధి**

కామేపల్లి మండలం పండితాపురం కొట్లాట కేసుకు సంబందించిన కేసులో ఖమ్మం జిల్లా జైలు లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలను మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీర య్య ,జిల్లా నాయకులు జీవన్ జైలులో పరామర్శించారు . ఈ సందర్భంగా ఎంపీ నామ జైలు లోపలికి వెళ్లి, బాధిత పార్టీ కార్యకర్తలు ధనేకుల హన్మంత రావు, ధనేకుల మాధవరావు, చల్లా హరి, చల్లా నాగేంద్ర బాబు, చల్లా నరేష్ లను ములాఖత్ లో కలిసి,మాట్లాడి, దైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యకర్తలను పార్టీ కన్న బిడ్డల్లా కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని నామ ఈ సందర్భంగా అన్నారు. కార్యకర్తలే పార్టీకి రథసారధులు, దిశా నిర్దేశకులని, వారికి ఏ కష్టమొచ్చినా అండగా ఉండి కాపాడుకుంటామని, .అధైర్యపడాల్సిన పని లేదని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుగోమ్మలని అన్నారు. అక్కడే ఉన్న కామేపల్లి మండల నాయకులు తోను, బాధిత కుటుంబ సభ్యులతోను మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తాళ్లూరి జీవన్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరి ప్రియ, పార్టీ కామేపల్లి మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, తీరాల చిదంబరం, కృష్ణ ప్రసాద్,అచ్చుయ్య, నూనావత్ సూర్య పాల్గొన్నారు.

# అభాగ్యులకు అప్పన్న హస్తం అందించడం అభినందనీయం

## –బుద్ధ పౌండేషన్ అనాధ ఆశ్రమంను ప్రారంభించిన, –చిలకబత్తిని కనకయ్య



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 16 ఖమ్మంలోని నేహా టవర్స్ ప్లాటు నంబర్ 301 లో గౌతమ బుద్ధ ఫౌండేషన్ వారిచే అనాధ ఆశ్రమంను చిలకబత్తిని కనకయ్య ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రిటైర్డ్ ఆర్ డి.ఓ.కునమాల సారయ్య, జాలాది స్వరూప మాట్లాడుతూ ఆపన్న హస్తం అందించాలనే లక్ష్యంతో ఆశ్రమం ఓపెన్ చేశామని అభాగ్యులకు సేవలు చేస్తూ అండగా ఉండాలని అనుకున్నాము అని మాతో పాటు సేవ తత్పరులు కలిసి రావాలని కోరడం జరిగింది ప్రారంభకులు కనకయ్య మాట్లాడుతూ ప్రజల కష్టాలను కన్నీళ్లను తుడిచే అదృష్టం అందరికి రాదని సహృదయులకే అది సాధ్యమని ఎదుటి వారి బాధను పట్టించుకునే ఆలోచన బుద్ధుని ద్వారా వచ్చిందని ఆ ఆలోచనను అమలు చేసే సాహసించటం గొప్ప వ్యక్తిత్వం గల సమాజ సేవ చేయడం సాధ్యం అని సారయ్యకి, స్వరూపకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టైటైర్డ్ ఆర్.డి.ఓ.గులగట్టు ఎల్లయ్య,జి.సాయిబాబు, జంగం లక్ష్మణ రావు, బుడిపుటి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి



**- ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , ఫిట్ సెక్రటరీ రామారావు మేనేజర్ నరసింహారావు తో చర్చించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి తో పాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. 2023-24 జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన 100 లక్షల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా ఉద్యోగస్తులకు ప్రోత్సాహ బహుమతులు



అందజేయాలని , ఉద్యోగులకు ప్లేడేలు , పీహెచ్డీలు పెంచి ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక ప్రయోజనాల విషయంలో సహకరించాలని కోరారు. ఐ.ఎన్.టి.యు.సి నూతన కమిటీ సభ్యులకు మేనేజర్ నరసింహారావు శుభాకాంక్షలు తెలుపుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి తీయడంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర నాయకులు ఆల్బర్ట్ , బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క , క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , ఫిట్ కార్యదర్శులు బాలాజీ (కిష్టారం ఓసి) నాగేశ్వరరావు (జే.వి.యర్ సి.హెచ్.పి), ఐఎన్‌టియుసి నాయకులు పోశం శ్రీనివాస్ , కోటేశ్వరరావు, ఐవి రెడ్డి, పొట్టి కిరణ్, అశోక్, చెన్నకేశవరావు, బొర్ర చంద్రశేఖర్ , లింగమూర్తి ,మున్వర్ ఖాన్, సురేష్, శ్రీధర్, కలవల శ్రీను,సత్యనారాయణ,రఫి, దాసరి శ్రీను, కిషన్ రావు, సునీల్, శివకుమార్, కుమార్, శేషపు శ్రీనివాస్, కుమార్ , రవిశంకర్ , కుమార్ , సదానందం , రాము ఫిట్ కమిటీ , మైన్స్ కమిటీ , సేఫ్టీ కమిటీ , ఇతర కమిటీ నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ 750 ల కూలి చెల్లించాలి

**- ఏఐకేఎంఎస్-ఐ ఎఫ్ టి యు.**



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ 750లు ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు)జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, అఖిలభారత రైతు- కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)జిల్లా నాయకులు సూర్ణపాక నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఇల్లందు మండలం మిట్టపల్లిలో ఉపాధిహామీ కూలీలతో ఏర్పాటుచేసిన గ్రూప్ మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈపథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు జాగ్రత్తలు పాటించాలి

**-మునిపల్ కమిషనర్**

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) - మున్సిపాలిటీపరిధిలోని 3 వ వార్డ్ లో మునిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి మంగళవారం పర్యటించారు. ఈ క్రమంలో మంచి నీటి సరఫరా, పారిశుధ్య పనులు పరిశీలించి, వార్డ్ ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, ప్రస్తుత వేసవి కాలం లో నీటి సరఫరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్రాగు నీటి సరఫరా చేయుటకు, పారిశుధ్య పనుల పై సంబంధిత సిబ్బంది కి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిఈ , ఏఈ , నీటి సరఫరా సిబ్బంది, జవాన్ లు పాల్గొన్నారు.




# జే.వి.ఆర్ సిహెచ్.పి సమస్యలపై డి.జిఎం తో చర్చించిన ఐఎన్‌టియుసి నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- జే.వి.ఆర్ సిహెచ్.పి సమస్యలపై డి.జి.ఎం తో ఐఎన్.టియుసి నాయకులు మంగళవారం చర్చించారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ,జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ ఆధ్వర్యంలో జే.వి.ఆర్ సి.హెచ్.పి ఫిట్ కార్యదర్శి నాగేశ్వరరావు , సెంట్రల్ కమిటీ , బ్రాంచ్ కమిటీ , ఫిట్ కమిటీ నాయకులు డీ.జీ.ఎం సోమశేఖర్ తో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పని వేళల్లో మార్పు చేయాలని , బెల్ట్ ల మీద డస్ట్ ఎక్కువ రావడంతో వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని , తక్కువ మ్యాన్ పవర్ తో ఉద్యోగులకు పని భారం పడుతున్నందున మ్యాన్ పవర్ ను పెంచవలసిన అవసరం ఉందని వారు తెలియజేసారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ బి.జనప్రసాద్ తో మాట్లాడి పరిష్కారం చేస్తామని వారు తెలిపారు. డీ.జీ.ఎం మాట్లాడుతూ ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులకు అభినందనలు తెలిపారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర నాయకులు ఆల్బర్ట్ , బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క , క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు పోశం శ్రీనివాస్ , నాగేందర్ రావు, శెట్టిపల్లి నవీన్ కుమార్ , నగేష్, నాగయ్య, శ్రీనివాస్, వరప్రసాద్, శ్రీనివాస్, రమేష్, రమేష్, శంకర్, ఈశ్వర్, రాం బాబు, శరీన్, లక్ష్మీ ప్రసాద్, శ్రీనివాస్, వెంకన్న, రామ కృష్ణ, లక్ష్మణ్ సింగ్, నగేష్, సతీష్ బాబు, ఫిట్ కమిటీ , మైన్స్ కమిటీ , సేఫ్టీ కమిటీ , ఇతర కమిటీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు , మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




